విశాలాంధ్ర
విజయనగరం
మంగళవారం 16, ఏప్రిల్ 2024

18న వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బడుకొండ నామినేషన్

విశాలాంధ్ర-నెల్లిమర్ల: ఈనెల 18న వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడు నామినేషన్ చేయనున్నట్లు ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు వెల్లడించారు. నెల్లిమర్ల మండలం మొయిదలో సోమవారం మధ్యాహ్నం ఆయన విలేకరులతో మాట్లాడారు. నెల్లిమర్ల తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించనున్న నామినేషన్ కార్యక్రమాన్ని నియోజకవర్గంలో నాయకులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. విలేకరుల సమావేశంలో జెడ్పీటీసీ గదల సన్యాసినాయుడు, వైసిపి మండల అధ్యక్షులు చనమల్లు వెంకటరమణ, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములు నాయుడు, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంఠం, టూరిజం డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఉదయం 5.30 కే మాక్ పోల్

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-రాజాం/చీపురుపల్లి: ఎన్నిక రోజు ఉదయం 5.30 కే మాక్ పోల్ నిర్వహించాలని, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. అప్పటికి ఏజెంట్లు రాకపోతే, 15 నిమిషాలు ఎదురు చూసి, వచ్చినా రాకున్నా 5.45 కి మాక్ పోల్ ప్రారంభించాలని చెప్పారు. నిర్ణీత సమయానికి ఈ ప్రక్రియ ప్రారంభించాలని, దీనికోసం ఉదయం 5 గంటలకే పోలింగ్ బూత్ లో ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పై సంపూర్ణ అవగాహన కల్పించుకొని, ఒక్క తప్పు కూడా దొర్లకుండా ఈ ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ, ఈవిఎంలు, వివి ప్యాట్ల పనితీరుపై పిఓలు, ఏపిఓలకు చీపురుపల్లి నియోజకవర్గ కేంద్రాల్లో రెండోవిడత శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియ, ఈవీఎంల పనితీరు, పిఓలు, ఏపిఓల విధులు, బాధ్యతలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఎన్నికల కమిషన్ రూపొందించిన వీడియోను ప్రదర్శించడం ద్వారా పూర్తి స్థాయి అవగాహన కల్పించేందుకు కృషి చేసారు. ఈ శిక్షణా కార్యక్రమాలను కలెక్టర్ నాగలక్ష్మి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోలింగ్ రోజున, సంబంధిత పోలింగ్ బూత్ లో పివో ల బాధ్యత అత్యంత కీలకమని చెప్పారు. రీ పోలింగ్ కు ఎక్కడా అవకాశం ఇవ్వకూడదని, ఎట్టి పరిస్థితి లోనూ తప్పులు, పొరపాట్లు జరగకూడదని స్పష్టం చేశారు. మూడో విడత శిక్షణా కార్యక్రమాన్ని మే మొదటి వారంలో నిర్వహిస్తామన్నారు. మాక్ పోల్ పూర్తి అయిన వెంటనే, వివి ప్యాట్ లను ఖాళీ చేయాలని, ఈవిఎం లను రీసెట్ చేసిన తరువాతనే పోలింగ్ ను ప్రారంభించాలని చెప్పారు. నిర్ణీత సమయం ఉదయం 7 గంటలకే పోలింగ్ ప్రారంభించాలని, ఉదయం నుంచే వీలైనంత వరకు వేగంగా పోలింగ్ ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. పీఓలు ఎన్నికల కమిషన్ ఆదేశాలను ఉన్నది ఉన్నట్లు ఖచ్చితంగా అమలుచేయాలని ఆదేశించారు. పోలింగ్ ఏజెంట్లుగా వాలంటీర్లు ఉండకూడదని స్పష్టం చేశారు. రాజీనామా చేసిన వాలంటీర్ల గురించి బీఎల్వోలు, లేదా ఎంపీడీవో ధ్రువీకరించిన తరువాత ఏజెంట్లుగా అనుమతించ వచ్చునని సూచించారు. ఏజెంట్లు తప్పనిసరిగా ఆ నియోజకవర్గానికి చెందిన ఓటర్ అయ్యిఉండాలని స్పష్టం చేశారు. సర్పంచులు, వార్డు మెంబర్లు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు కూడా ఏజెంట్లుగా ఉండవచ్చునని తెలిపారు. పిఓ లు ఫారం 17 సి, పిఓ డైరీ, పిఓ రిపోర్ట్, పిఓ డిక్లరేషన్ లను తప్పులు లేకుండా, అన్నిట్లో ఓకే విధమైన వివరాలతో నింపాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమాల్లో చీపురుపల్లి ఆర్డీవో, ఆర్వో ఆయా మండలాల ఏఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పుణ్యగిరిలో 60 కుటుంబాలు వైసీపీలో చేరిక

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట పుణ్యగిరి గదపూరులో 60 కుటుంబాలు మాజీ ఎమ్మెల్యే శోభ హైమావతి, బొడ్డవర గ్రామపెద్ద సాంబరాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు సమక్షంలో 60 కుటుంబాల గిరిజనులు సోమవారం సాయంత్రం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి పుణ్యగిరిలోని గడప గడపకు వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడుబండి మాట్లాడుతూ వైసీపీ ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎస్.కోట ఎమ్మెల్యేగా నన్ను, విశాఖ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బొత్స ఝాన్సీ లక్ష్మిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. మాయమాటలతో మీ ముందుకు ప్రతిపక్ష టీడీపీ నేతలు కూటమి కట్టి వస్తారని, అటువంటి వారికి తగిన బుద్ధిచెప్పాలని హితవుచెప్పారు. రాబోయే కొద్ది రోజుల్లో బొడ్డవర సమీపంలో ఉన్న జిందాల్ భూముల్లో పలు ప్రయివేటు పరిశ్రమలు ఏర్పాటు కాబోతున్నాయని, ఆ పరిశ్రమల్లో చదువుకున్న యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే శోభ హైమావతి, సాంబరాజు మండల పార్టీ అధ్యక్షుడు మోపాడ కుమార్, నాయకులు వాకాడ రాంబాబు, షేక్ రెహ్మాన్, పుణ్యగిరి ట్రస్టు బోర్డు చైర్మన్ పొలమరశెట్టి రామకృష్ణ, వార్డు సభ్యులు భారతి, శ్రీను, మజ్జి శేఖర్, యలమంచిలి అప్పారావు, సీదర అర్జున్, పాపారావు, రైల్వే నేతేటి శివ, పెనగంటి జగదీష్, కృష్ణారెడ్డి, సీతంపేట వై.ఈశ్వరరావు, సరిపల్లి గణేష్, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

చేసిన పనికి వంద రూపాయలు కూడా కిట్టడం లేదు...

ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఉపాధి కూలీల ఆందోళన

విశాలాంధ్ర-కొత్తవలస: ఉపాధిహామీ పథకం ద్వారా పనులు చేస్తున్న కూలీలకు పనికి తగ్గ వేతనం రాలేదని సోమవారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఉపాధి కూలీలు ఆందోళన చేపట్టారు. చేసిన పనికి కనీసం వంద రూపాయలు కూడా కిట్టలేదన్నారు. మండుటెండలో పనిచేసినా కూలీల పొట్టగడవ లేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఉపాధి పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఎత్తేసే ఉద్దేశ్యంలో ఉందని సిఐటీయు, వ్యవసాయ కార్మిక సంఘ నేతలు మద్దిల రమణ, గాడి అప్పారావులు మండి పడ్డారు. కనీస వేతనం 300 ఇవ్వాలని, వేసవి అలెవెన్సులు విడుదల చేయాలని, టెంట్లు, గునపాలు ప్రభుత్వమే పంపాలని డిమాండ్ చేసారు. వారం వారం పేమెంట్స్ అందాలని, మేట్ల జీతాలు విడుదల చేయాలని పేర్కొన్నారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీఓ కి అందజేసారు.

ఎన్ని కూటములు ఏకమైన మళ్ళీ జగనే సీఎం

ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎన్ని పార్టీలు జతకట్టి వచ్చిన మరోసారి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సీఎం కావడం ఖాయమని ఓటర్లు ఫ్యాను గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. సోమవారం పురపాలక సంఘం పరిధిలోగల 21 వ వార్డు ఇందిరమ్మ కాలనీలో ఎన్నికల ప్రచారం ఎమ్మెల్యే శంబంగి నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ ప్రజలను మోసం చేసినందుకే చంద్రబాబు కూటములు కట్టారన్నారు. వైయస్సార్సిపి 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసిందని, నవరత్నాల పథకాల వల్ల పేదల జీవితాలు బాగుపడ్డాయని అన్నారు. గత టీడీపీ ప్రభుత్వానికి ఈ ఐదేళ్లలో వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి మధ్య తేడా గమనించాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యే గా,ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జెసిఎస్ కన్వీనర్ శంబంగి వేణుగోపాలనాయుడు, మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ రావు,వైస్ చైర్మన్లు గోళగాన రమాదేవి,చెలికాని మురళీకృష్ణ, జిల్లా జెసిఎస్ కన్వీనర్ శంబంగి శ్రీకాంత్, పట్టణ పార్టీ అధ్యక్షుడు చోడిగంజి రమేష్ నాయుడు,జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షుడు తూముల రాంసుధీర్, పట్టణ జెసిఎస్ కన్వీనర్ రేజేటి ఈశ్వరరావు,వార్డు ఇంచార్జ్ చంద్రంపూడి రమేష్,వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నీతివంతమైన పాలన అందించిన వైసీపీని మరోసారి ఆశీర్వదించాలి

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: నీతివంతమైన, ప్రజా రంజకపాలన అందించిన వైసీపీకి మరోసారి ప్రజలు ఆశీర్వదించాలని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, పిలుపునిచ్చారు. ఇంటింటి ఎన్నికల ప్రచారంలో భాగంగా పూల్ బాగ్ వ్యాసన్నారాయణ మెట్ట ప్రాంతం నుంచి ప్రచారాన్ని ప్రారంభించారు. ఆ ప్రాంతానికి చేరుకున్న జననేత కోలగట్ల వీరభద్రస్వామి గారు మరియు డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి కు ప్రజలు అఖండ స్వాగతం పలికారు. పూలమాలలు వేసి అభినందించారు. మహిళలు హారతులు పట్టి విజయ తిలకాలను దిద్దారు. అభివృద్ధి ప్రదాతకు స్వాగతం అంటూ నినాదాలు చేశారు. అడుగడుగునా జననీరాజనం పలికారు. వృద్ధుల సైతం ఇంటి బయటకు వచ్చి కోలగట్లను ఆప్యాయంగా పలకరిస్తూ అభినందనలు తెలిపారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వము అందించిన సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో తాము చేసిన అభివృద్ధిని వివరిస్తూ ముందుకు సాగారు. తెలుగుదేశం, జనసేనకు చెందిన 20 కుటుంబాల వారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి, మూడవ డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ మెందారమణ, సీనియర్ పార్టీ నాయకులు సిద్ధ బత్తుల జగదీష్ మాట్లాడుతూ ఐదేళ్లపాటు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పరంగా కోలగట్ల వీరభద్ర స్వామి చేపట్టిన చర్యలు గూర్చి వివరిస్తుంటే ప్రజలు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారన్నారు. ఎన్నో ఏళ్లుగా తాగునీటికి ఇబ్బందులు పడుతున్న తమకు వాటర్ ట్యాంకుల నిర్మాణాన్ని చేపట్టి తాగునీటికి ఇబ్బందులు లేకుండా చేసిన వైనం గుర్తుచేసుకొని ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. అన్ని ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రజల కనీస అవసరాలను తీర్చడం ఒక బాధ్యతగా తీసుకున్నామన్నారు. అందువల్లనే నగరం అన్ని రంగాల లో అభివృద్ధి చెందిందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఓవైపు సంక్షేమం మరో వైపు అభివృద్ధి చూసిన వైసిపి ప్రభుత్వానికి ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ప్రజలను మభ్య పెట్టే విధంగా ప్రతిపక్షం లేనిపోని అవాస్తవాలను మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. అయితే విజ్ఞులైన ప్రజలు వాస్తవాలను గ్రహిస్తున్నారన్నారు. నగరంలో 11 వాటర్ ట్యాంకులు నిర్మించి అన్ని ప్రాంతాలకు దాహార్తిని తీర్చగలిగారన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ ఎస్ వి వి రాజేష్, కార్పొరేటర్ బండారు ఆనందబాబు, మూడో డివిజన్ పార్టీ ఇంచార్జ్ వేముల రాంప్రసాద్, 3వ డివిజన్ యువజన విభాగం అధ్యక్షులు నైదాన సతీష్ పాల్గొన్నారు.

వైసిపి కి చెందిన పలు కుటుంబాలు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-చీపురుపల్లి : ఎన్నికల ప్రచారంలో భాగంగా చీపురుపల్లి నియోజకవర్గం చీపురుపల్లి మండలం ఆకులపేట గ్రామంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న టిడిపి యువ నాయకులు, రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు సమక్షంలో ఆకులపేట నుంచి వైసీపీని వీడి పిన్నింటి రామునాయుడు వారి అనుచరులతో 20 కుటుంబాలు టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రామ్ మల్లిక్ నాయుడు మాట్లాడుతూ ప్రజలపక్షాన టీడీపీ నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటుందన్నారు. పేద కుటుంబాలకు కూడు గూడు గుడ్డ అనే నినాదంతో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ఇచ్చిన మాటను తూచా తప్పక చేసిన ఘనతను దక్కించుకుందన్నారు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రౌతు కాము నాయుడు చిన్నారావు గౌతు నారాయణరావు గవిడి నాగరాజు సబ్బి సోనియా తదితరులు పాల్గొన్నారు.

నాట్యకారులకు సీతం యాజమాన్యం కానుకలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : శ్రీ భగవతి నృత్య కళామందిర్ ఆధ్వర్యంలో ఈనెల 23న నిర్వహించనున్న 12 గంటల నిర్విరామ కూచిపూడి నృత్య ప్రదర్శనలో పాల్గొంటున్న 60 మంది నృత్య కళాకారులను స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం సత్కరించింది. ఈ సందర్భంగా రెండు లక్షల రూపాయల వ్యయంతో ఒక్కొక్కరికి ఒక్కొక్క బొబ్బిలి వీణ బహూకరించారు. ఈ సందర్భంగా సీతం కళాశాల గ్రంథాలయంలో ముందస్తు అభినందన సభలో పాల్గొన్న కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు ప్రసంగిస్తూ రికార్డు స్థాయిలో జరగనున్న ఈ ప్రదర్శన విజయనగరాన్ని ప్రపంచంలో విజయ స్థానంలో నిలబెడుతుందన్నారు. ఈ సభలో సీతం ఇంజనీరింగ్ కళాశాలప్రిన్సిపాల్ డి.వి.రామమూర్తి, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ దామోదర్ నాయుడు, చెలపాక వెంకటలక్ష్మి, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపిలు ఎవ్వరైనా మండలంపై చిన్నచూపే..!

జామి మండలానికి ఇద్దరు ఎంపిలను ఎన్నుకునే అవకాశం

ఎవరైనా సరే కనిపిస్తే ఒట్టు



విశాలాంధ్ర-జామి: ఎక్కడా లేని విధంగా జామి మండలానికి అరుదైన అవకాశం లభించింది. మండలంలోని 25 పంచాయతీలలో సగం పంచాయతీలు విజయనగరం ఎంపి పరిధిలోకి, మిగిలిన సగం పంచాయతీలు విశాఖపట్నం పార్లమెంట్ పరిదిలోకి వస్తున్నాయి. అంటే మండలవాసులు ఇద్దరు ఎంపీల విజయానికి కీలకంగా మారారని చెప్పవచ్చు. ఇంతటి అదృష్టం కలిగిన జామి మండలంను ఇద్దరు ఎంపిలు ఎంతో అభివృద్ధి చేస్తారని ఊహించికుంటే మీరుపప్పులో కాలేసినట్లే. ఇప్పటి వరకు ఎన్నికైన ఎంపిలు అసలు జామిమండలంలోని కొన్ని పంచాయతీలు మన పరిదిలో ఉన్నాయనే సంగతే పూర్తిగా మరిచిపోయారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎన్నికల సమయంలో విశాఖ ఎంపిగా పోటీ చేసే అభ్యర్థులు కనీసం ఒక్కసారైనా ఓటు అడగడానికి ఏదో ఒక పంచాయతీకి తూతూమంత్రంగా వచ్చిపోతారు. కానీ విజయనగరం ఎంపి మాత్రం అసలు మండలానికే రారు. కానీ ఓట్లు మాత్రం వేయాలని స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే అభ్యర్థులు, నేతలు ఓటర్లను అడుగుతారు. ఇప్పటి వరకు జరిగిన, జరుగుతున్న కథ ఇదే. ఎన్నికైన అనంతరం స్థానిక నేతలకు ఆయా నియోజకవర్గ కేంద్రాలలో మాత్రం కలిసి పార్టీ కార్యక్రమాలను నిర్వహించుకుంటారు. తమకు ఓటు వేసి గెలిపించిన ఓటర్ల పరిస్థితిని నేరుగా తెలుసుకునే ఎంపిలే కరువయ్యారని పలువురు సీనియర్ ఓటర్లు సైతం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జామి మండలానికి ఎంపిద్వారా ఈమంచి పనిచేసామనే అనేందుకు ఒక్క ఉదాహరణ కూడా ఇటీవల కాలంలో లేదనే చెప్పాలి. జామిమండలాన్ని గుర్తు పెట్టుకునేలా ఓటర్లే తగిన తీర్పు ఇవ్వాలని పలువురు యువఓటర్లు ఆవేశాన్ని వెల్లగక్కుతున్నారు. మండలంలోని సమస్యలపై స్పందించే వారే మనకు ఎంపిలుగా ఉండాలని కోరుతున్నారు. ఈసారి ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులలో విశాఖ పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి శ్రీభరత్ మాత్రమే మండలకేంద్రానికి వచ్చి సమావేశం నిర్వహించారు. మిగిలిన వారు వస్తారో.. రారో వేచి చూడాల్సిందే.

తెర్లాం తహసీల్దార్‌గా రాజ్యలక్ష్మి బాధ్యతలు

విశాలాంధ్ర-తెర్లాం: తెర్లాం మండలంలో కొత్త తహసీల్దార్‌గా బి.రాజ్యాలక్ష్మి. సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కలెక్టరేట్ లో ఏఓ గా పనిచేస్తూ బదిలీలో భాగంగా తెర్లాం తహసీల్దార్ గా బదిలీ చేశారని అన్నారు. మండలంలో రాజకీయ నాయకులు, ప్రజలు, తోటి ఉద్యోగస్థులు, నా సేవలను వినియోగించుకోవాలని, అలాగే ఏ సమస్యలు ఉన్న నా దృష్టికి తేవాలని ఆమె అన్నారు.

అగ్నిప్రమాదాలు జరగకుండా నివారణ పద్ధతులపై అవగాహన అవసరం..

ఎస్.కోట అగ్నిమాపక అధికారి షేక్ మదీనా



విశాలాంధ్ర-శృంగవరపుకోట : అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ పద్ధతులపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని ఎస్.కోట అగ్నిమాపక అధికారి షేక్ మదీనా అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన, శృంగవరపుకోట అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో జాతీయ అగ్రిమాపక వారోత్సవాలలో భాగంగా సోమవారం శృంగవరపుకోట ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో డిపో మేనేజర్ కె.రమేష్ సమక్షంలో ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులకు అగ్నిప్రమాదాలు సంభవించనపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, నివారణ పద్ధతులపై అగ్నిమాపక అధికారి షేక్ మదీనా, ఫైర్ సిబ్బంది అవగాహన కల్పించారు. అనంతరం మంటలు ఆర్పే విధానాలను వివరిస్తూ ఫైర్ డ్రిల్స్ నిర్వహించారు.

24 న కూటమి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: విజయనగరం నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పూసపాటి అదితి విజయ లక్ష్మి గజపతి రాజు ఈ నెల 24 న (బుధవారం) నాడు నామినేషన్ వేస్తారని నియోజకవర్గ పార్టీ నాయకులు తెలిపారు. సోమవారం అశోక్ బంగ్లాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 24వ తేదీ ఉదయం 8 గంటలకు కోట జంక్షన్ నుండి భారీ ఊరేగింపుగా బయలుదేరి మూడులాంతర్లు, గంటస్తంభం, కన్యకాపరమేశ్వరి కోవెల మీదుగా పాత మహారాజ ఆసుపత్రి జంక్షన్ వరకు వెళ్లడం జరుగుతుందని, తదుపరి తహసీల్దార్ వారి కార్యాలయంలో 10.30 గంటలకు నామినేషన్ పత్రాలను సమర్పిస్తారని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో పెద్దఎత్తున టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొని పండగ వాతావరణంలో విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతిరాజు, జిల్లా పెద్దలు పాల్గొంటారని తెలిపారు. అదేవిధంగా ముఖ్యమంత్రి జగన్ సానుభూతి పొందడం కోసం చవకబారు రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. వీటిని ప్రజలు నమ్మకపోగా అసహ్యించుకుంటున్నారని నాయకులు విమర్శించారు. ఇటువంటి డ్రామాలు ఎన్ని చేసిన కూటమి విజయాన్ని అడ్డుకోలేరని, ప్రజల నుండి మా నాయకులకు వస్తున్న ఆదరణ చూస్తుంటే రాబోయేది ఎన్డీయే ప్రభుత్వమని అర్థమవుతుందని తెలిపారు. విజయనగరం ఎమ్మెల్యేగా అదితి విజయలక్ష్మి గజపతి రాజు భారీ విజయం సాధిస్తారని తెలిపారు.

ఆంధ్ర అభ్యాసన రాష్ట్ర పరిశీలకుడు శ్రీనివాస్ గొల్లపేట ప్రాథమిక పాఠశాల పరిశీలన

విశాలాంధ్ర-భోగాపురం : ఆంధ్ర అభ్యాసన పరివర్తన ద్వారా అమలౌతున్న విధివిధానాలను పరిశీలించడానికి రాష్ట్ర పరిశీలకుడు ఎన్.శ్రీనివాస్ మండలంలో గొల్లపేట ప్రాథమిక పాఠశాలను సోమవారం పరిశీలించారు. ఉదయం ప్రార్థన నుండి విద్యార్థులు మధ్యాహ్నం భోజనం స్వీకరించే వరకు పరిశీలించారు. విద్యార్థుల హాజరు, తల్లిదండ్రుల కమిటీ సమావేశం జరుగు తున్న తీరుతెన్నులు పరిశీలించారు. ప్రథమ చికిత్స పెట్టె నిర్వహణ, మనబడి నాడు - నేడు అమలౌతున్న తీరు, బోధనోపకరణాలు ఏర్పాటు, టాయిలెట్లు నిర్వహణ, నిధుల వినియోగం, సచివాలయ సిబ్బంది పర్యవేక్షణ వంటి అంశాలను పరిశీలించారు. పాఠశాల నిర్వహణలో ప్రధానోపాధ్యాయులు బి. కాశీరాజు సేవల పట్ల సంతృప్తి వ్యకం చేసారు. ఈ పర్యటన ఎం.ఇ.ఒ-2 బాలిపల్లి చంద్ర మౌళి, సీఆర్పీ మాత శేషుబాబు పాల్గొన్నారు.

వైసిపి విజయానికి సహకరించాలి

విశాలాంధ్ర-గజపతినగరం : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ విజయానికి ప్రజలందరూ సహకరించాలని గజపతినగరం జడ్పిటిసి గార తవుడు మండల పార్టీ అధ్యక్షులు గుడి వెంకట్రావు లు పిలుపునిచ్చారు సోమవారం మండలంలోని గంగ చొల్ల పెంట పట్రువాడ గ్రామాల్లో వైసిపి నేతలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఉపాధి హామీ వేతనం దారులను కలసి వారితో మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు బెల్లాన త్రినాధరావు సామంతుల పైడ్రాజు కరణం ఆదినారాయణ మండల సురేష్ తదితరులు పాల్గొన్నారు: ఫోటో రైట్ అప్ వైసీపీ విజయానికి సహకరించాలి.

మండల పరిషత్ త్రైమాసిక సర్వసభ్య సమావేశం

విధులపట్ల అలసత్వం వహిస్తున్న మండల పరిషత్ అధికారిణి

విశాలాంధ్ర-గంట్యాడ: మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం త్రైమాసిక సర్వసభ్య సమావేశము జరిగింది. పై సమావేశానికి మండలాధ్యక్షురాలు పీరుబండి హైమావతి అధ్యక్షతన సమావేశం జరిగింది. సంబంధిత శాఖాధికారులు, అనధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. పై సమావేశంలో మండల పరిషత్ అధికారులు శాఖలవారీగా ప్రగతి నివేదికలు జరిగిన అభివృద్ధి ఇంకా జరగవలసిన అభివృద్ధి గురించి కూలంకుశంగా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ అధికారిని పనితీరుపై అసంతృప్తి తీవ్ర విమర్శలు చెలరేగుట గర్హనీయం. మండల పరిషత్ అధికారిని భవాని సక్రమంగా అధికార విధులకు హాజరు కావటం లేదని మరియు హాజరైన దినమున కూడా శాఖల అభివృద్ధి పై అలసత్వం ప్రదర్శించుట అనైతిక చర్య గా సర్పంచులు ఎంపీటీసీలు అసంతృప్తి వ్యక్తం చేశారు మరియు సదరు అధికారిని మంజూరైన ప్రతి ఒక్క టెండర్ పై తనకు ఎంతో కొంత శాతం సొమ్మును ముట్ట చెప్పాలని లేనిచో సదరు పనులు మంజూరు కాబడుటలేదని అంటున్నారనిపలువురు సర్పంచులు ఎంపీటీసీలు అధికారిని తీరుపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇకపై విధి నిర్వహణ ఎడల మరియు సంబంధిత శాఖల పనితీరు కుంటుపడినచో ఇక మౌనంగా ఉండే ప్రసక్తి లేదని హెచ్చరించారు. సదరు అధికారిని కార్యాలయమునకు హాజరైన దినములలో తన పని గంటల సమయంలో కూడా తలుపులు వేసుకుని విశ్రాంతి తీసుకుంటున్నట్లుగా అనధికారికంగా తెలియ వచ్చింది ఇటువంటి చర్యలు పనితీరు సరళి ఎంత మాత్రం ఉపేక్షించలేమని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పీరు బండి జైహింద్ కుమార్ జడ్పిటిసి వర్రి నరసింహమూర్తి. ఎంపీడీవో భవాని తదితరులు పాల్గొన్నారు.

దబ్బిరాజుపేట సచివాలయంలో ఆరుగురు వాలంటీర్ల రాజీనామా

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని దబ్బి రాజుపేట గ్రామ సచివాలయం పరిధిలో గల చామలాపల్లి, దబిరాజుపేట గ్రామపంచాయతీలో గల 6గురు గ్రామ వాలంటీర్లు తమ పదవులకు రాజీనామా చేశారు.ఈ మేరకు మంగళవారం తమ రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శి తాడి ధనలక్ష్మికి అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ వాలంటీర్లు మాట్లాడుతూ ప్రజా రంజకమైన పాలన సాగిస్తున్న సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకునేందుకు తామంతా శక్తి వంచన లేకుండా పనిచేసేందుకే తాము రాజీనామా చేసినట్లు చెప్పారు.

నేడు రాజా కళాశాలలో సింధు హాస్పిటల్స్, హెట్రో క్యాంపస్ ఉద్యోగాలకు హాజరుకండి

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణం రాజా ఆర్ ఎస్ఆర్కె రంగారావు కళాశాలలో ఈ నెల 16 న మంగళవారం సింధు హాస్పిటల్స్, హెట్రో సంస్థల క్యాంపస్ డ్రైవ్‌ను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ చల్లా వీరేంద్రకుమార్ తెలిపారు.ఈ క్యాంపస్ డ్రైవ్ లో డిగ్రీ బి.ఎస్సీ కెమిస్ట్రీ, బి.ఎ, బి. కామ్ ఎం ఎస్సీ కెమిస్ట్రీ (2020-21,2021-22, 2022-23, 2023-24) పూర్తి చేసిన విద్యార్థినీ విద్యార్థులు లేదా ప్రస్తుతం ఫైనల్ ఇయర్ చదువుతున్న వారు అర్హులని, ఇంటర్వ్యూ కు అటెండ్ అయ్యే విద్యార్థులు ఉదయం 9.30ని లకు కళాశాలకు రెస్యూమ్ తో పాటుగా వారి యొక్క సర్టిఫికెట్స్, మార్క్స్ లిస్ట్, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజు ఫోటోలతో అటెండ్ అవ్వాలని తెలిపారు. ఈ సదావకాశన్ని బొబ్బిలి మరియు పరిసర ప్రాంత విద్యార్థులు అందరూ ఉపయోగించుకోవాలని తెలిపారు.

ఎస్టి ఎస్సి సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించి గిరిజనులను మోసం చేసిన జగన్

ఎస్ కోట కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ళ లలిత కుమారి

విశాలాంధ్ర-వేపాడ: నాడు తెలుగుదేశం ప్రభుత్వం హయంలో చంద్రబాబు నాయుడు గిరిజనుల అభివృద్ధి కోసం ఎస్టి ఎస్సి సబ్‌ప్లాన్ నిధుల ద్వారా అనేక సంక్షేమ పథకాలు అందించి అభివృద్ధి చేయగా ఒక్క అవకాశం అని చెప్పి గద్దెనెక్కిన జగన్మోహన్ రెడ్డి ఎస్టీ ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్లించి రాష్ట్రంలో గిరిజనులను ఆర్థికంగా మోసం చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని శృంగవరపుకోట కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ళ లలిత కుమారి విమర్శించారు. మండలంలోని కొండగంగుపూడి గ్రామంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు పోతల వెంకటరమణ అధ్యక్షతన గ్రామ మాజీ సర్పంచ్ చల్ల వెంకట్రావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ నాడు ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల ద్వారా గ్రామానికి ఆటోలను టాటా ఏసీలు సైకిల్లు అందించడం జరిగిందన్నారు, అలాగే గిరిజనులతో సేంద్రియ వ్యవసాయం ద్వారా రాగులు సజ్జలు జొన్నలు వంటివి పండించి, ఆ పంటలను నిత్యవసరాల ద్వార ప్రజలకు అందించే వారని నేడు నిత్య అవసరాల ద్వారా బియ్యం తప్ప ఏమైనా ఇస్తున్నారా అని సభాముఖంగా అడగగా ఇవ్వలేదన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గ్రామాన్ని రూ.12 కోట్ల నిధులతో అభివృద్ధి చేశానని ఈ ప్రభుత్వంలో ఒక్క పనైనా చేశారా అని గ్రామస్తులని అడగగా చేయలేదని బదులిచ్చారు. తెలుగుదేశం హయాంలో పరిశ్రమలు అనేకం వచ్చాయని అందుకే మరిన్ని పరిశ్రమలు రావాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు రావాలని అందుకు ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా నన్ను,విశాఖ ఎంపీగా శ్రీ భరత్ని గెలిపించాలని కోరారు.అనంతరం నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి కూటమి పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు కరపత్రాల ద్వారా వివరిం చారు. ముందుగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ళ లలిత కుమారికి హారతుల పట్టి నుదుటి కుంకుమ దిద్ది,పూల వర్షం కురిపించి, డప్పు వాయిద్యాల నడుమ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మి, గ్రామ మాజీ ఎంపీటీసీ గనివాడ వెంకటరావు, నాయకులు అవగడ్డ పిన్నంనాయుడు, గోగాడ జగన్నాథం నాయుడు,ముమ్ము లూరి రామచంద్రుడు,నాయుడు, నిరుజోగి అమ్మతల్లి నాయుడు గుమ్మడి గణేష్,పాతబోయిన శ్రీను, పోలినాయుడు, గ్రామ టిడిపి నాయకులు, తెలుగుదేశం,జనసేన,బిజెపి నాయకులు,కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



ఈవిఎంల తరలింపు ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర-నెల్లిమర్ల: నెల్లిమర్లలోని ఇవిఎం గోదాంలో నిర్వహిస్తున్న ఇవిఎంల తరలింపు ప్రక్రియను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి సోమవారం తనిఖీ చేసారు. ర్యాండమైజేషన్ ద్వారా ఈవిఎంలను వివిధ నియోజకవర్గాలకు కేటాయించిన విషయం తెలిసిందే. నియోజకవర్గాలకు కేటాయించబడ్డ ఇవిఎంల సీరియల్ నంబర్ల ప్రకారం, వాటిని ఆయా నియోజకవర్గాల వారీగా వేరుచేసి, స్కానింగ్ చేసి, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమక్షంలో వాహనాల ద్వారా స్ట్రాంగ్ రూమ్ లకు తరలించారు. కార్యక్రమంలో ఈవిఎమ్స్ నోడల్ ఆఫీసర్ బి.ఉమాశంకర్, డిఆర్డిఏ పిడి ఏ.కళ్యాణ చక్రవర్తి, రాజకీయ పార్టీల ప్రతినిధులు, రెవెన్యూ, డిఆర్డిఏ, ఆర్.డబ్ల్యు.ఎస్. అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం జగన్ పై రాళ్ల దాడి దారుణం

జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-చీపురుపల్లి: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా బస్సు యాత్ర చేస్తుండగా జగన్మోహన్ రెడ్డి పై కొన్ని దుష్ట శక్తులు రాళ్లతో దాడి చేయడం హేయమైన చర్య అని ఈ విధమైన చర్యలు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టువంటివని విజనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. చీపురుపల్లిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన కొవ్వొత్తుల ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ఫ్యాక్షన్ రాజకీయాలకుతె ర లేపుతున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డికి ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసి ఏం చేయాలో తోచక ఈ విధమైనటువంటి చర్య దుశ్చర్యలకు ప్రజలను రెచ్చగొడుతున్నారని ఆయన అన్నారు. చంద్రబాబు నాయుడు ఎన్ని ప్రణాళికల రూపొందించుకున్న జగన్మోహన్ రెడ్డి విజయాన్ని ఆపలేరని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలు మరోసారి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏ ప్రాంతంలో చూసిన ప్రజలు జగన్మోహన్ రెడ్డికి బ్రహ్మరథం పడుతున్నారని ఆయన అన్నారు. జగన్మోహన్ రెడ్డి నిష్పక్షపాతముగా అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను అందజేశారు అన్నారు. సచివాలయ వ్యవస్థల ద్వారా వాలంటీర్ వ్యవస్థ ద్వారా సుపరిపాలన అందించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లానా చంద్రశేఖర్ చీపురుపల్లి నాయకులు కే వి వి సూర్యనారాయణరాజు. ఇప్పిలి అనంతం మీసాల వరహాల నాయుడు. వలి రెడ్డి శ్రీనివాస నాయుడు దన్నాన జనార్ధన్ ఆర్ త్రినాధ శ్రీను బాబు తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల పట్ల అపమత్తత అవసరం

విశాలాంధ్ర-కొత్తవలస: వేసవికాలంలో తరుచుగా జరుగుచున్న అగ్నిప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొత్తవలస అగ్నిమాపక కార్యాలయ అదికారి.వై.అశోక్ కుమార్ తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా సోమవారం పిఎంఎల్ కాంప్లెక్స్ వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అతస్తుల్లో,పాఠశాలల్లో,సినిమాహాల్లు,గ్యాస్, అగ్నిప్రమాదాలు ఏర్పడినప్పుడు ప్రజలు ఎలా స్పందించాలో పలు ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించారు.సిబ్బంది ప్రదర్శించిన తీరు పలువురుని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో శారదా కంపెనీ యాజమ్యం పాల్గొంది.

52 మంది వాలంటీర్లు రాజీనామాలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: నగరంలో పలు డివిజన్లకు సంబంధించిన 52 మంది వాలంటీర్లు రాజీనామాలు చేశారు. ఈ మేరకు తమ రాజీనామా లేఖలను నగరపాలక సంస్థ కమిషనర్ ఎంఎం నాయుడు నకు అందజేశారు. 2వ డివిజన్ నుంచి 16 మంది, 12 వ డివిజన్ నుంచి 10 మంది, 47 వ డివిజన్ నుంచి 12 మంది, 41వ డివిజన్ నుంచి 14 మంది మొత్తంగా 52మంది వాలంటీర్లు రాజీనా మాలు చేశారు. రాజీనామా చేసిన సందర్భంగా సుజాత మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా సేవా దృక్పథంతో ప్రజలకు సేవ చేసామని అన్నారు. అందుకు ప్రతిగా ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గౌరవ వేతనాన్ని కూడా అందజేశారన్నారు. అయితే తాము ప్రజలకు అందిస్తున్న మెరుగైన సేవలను చూసి ఇతర రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తులు చులకన చేస్తూ, ఎగతాళిగా మాట్లాడడం వలన తాము తీవ్ర మనస్థాపానికి గురై స్వచ్ఛందంగా రాజీనామాలు చేస్తున్నామని చెప్పారు. వాలంటరీ వ్యవస్థ ఏర్పాటు అయినప్పటి నుండి ప్రతిపక్షం నాయకులు తమపై లేనిపోని అవహేళనకరమైన వ్యాఖ్యలు చేయడం బాధాకరంగా ఉందని అన్నారు. ప్రతినెలా ఒకటో తేదీ నాటికి పింఛన్లు అందజేస్తుంటే వృద్ధుల కళ్ళల్లో ఆనందం ఎప్పటికీ మర్చిపోలేమని అన్నారు. రానున్న మంచి రోజుల్లో అంతా మంచే జరగాలని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

పట్టణ ప్రజలుపారిశుధ్య సిబ్బందికి సహకరించాలి

మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణ పారిశుధ్య మెరుగుకు పట్టణ ప్రజలు తడి చెత్త పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ పారిశుధ్య వాహనాలకు అందించాలని, చెత్తను విత్తలవిడిగా ఖాళీ స్థలాల్లోనూ మున్సిపల్ కాలువలను వేయరాదని వేస్తే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి హెచ్చరించారు. మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి సోమవారం క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్, ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో రాతి పనివారి వీధి, నాగాశపు వీధి, కోరాడ వీధి మరియు టిటిడి కళ్యాణ మండపం రోడ్డు నందు పర్యటించారు.రాతిపని వారి వీధి మరియు కోరాడ వీధులలో ఇంటింటి చెత్త సేకరణ పరిశీలించి కాలువలలో సిల్టు తొలగించాలని, ఖాళీ స్థలంలో చెత్తలు వేయకుండా చూడాలని ఆదేశించారు. వార్డులలో కమిషనర్ వారు పర్యటనకు వచ్చినప్పుడు వార్డ్ ఎమినిటీ సెక్రటరీ తప్పకుండా హాజరయ్యేలా చూడాలని మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీరు కి ఆదేశించారు.

విజయనగరం నియోజకవర్గం పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గం నియామకం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక విజయనగరం పట్టణంలో వుడా కాలనీలో యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షలు రెవ. ఎస్. మధు ఆధ్వర్యంలో విజయనగరం నియోజకవర్గం పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గం ఏర్పాటైనదాని ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు డా.పి. ప్రేమానందం తెలియచేసారు. నూతన కార్యవర్గ సభ్యులు సీనియర్ సలహాదారులుగా బిషప్. ఎం.పాల్సన్, డా. ఎం. ఐజక్, రెవ. బి.ఎం. రాజు, డా. పిరిడి పాల్, రెవ. డి ఎలీషా,పట్నానా దేవిడ్ రాజు, ఆర్. సుధాకర్ లను ఎన్నుకొనగా, కమిటి సభ్యులుగా రెవ. వివేక్, రెవ.జి. స్టీఫెన్ పాల్సన్, రెవ.కె.థెయఫిలస్ రెడ్డి, రెవ.వి.సత్యరాజు, ఎల్. మధుసూదన్, జి సుధాకర్,రెవ. ఎం.సైమన్ సుదీర్, రెవ.ఎ. జయప్రకాశ్, రెవ.కె.థామస్ పాల్, రెవ. బి. సాల్మన్ రాజు, రెవ. జి.బాను శామ్యూల్,రెవ. ఎబ్బోజు, ఆర్. మధు మనోహర్, రెవ.ఎ. సునీల్ రెవ.ఎం శామ్యూల్,టి. కరుణకుమార్ రెవ. కె.చంటి బిషప్. కె.జె. ఫిలెమోన్, పాస్టర్.కె సునీల్ సుధాకర్ లు నియమించబడిరి. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ డా. బి.జాన్ వెస్లీ పాల్గొని సందేశం అందించారు.

తాటిచెట్టుపై నుండి జారిపడి వ్యక్తి మృతి

మృతుడు పూసపాటిరేగ మండలం, రెల్లివలస గ్రామవాసి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట మండలం, ముషిడిపల్లి గ్రామం వద్ద తాటి చెట్టుపై నుంచి జారిపడి కిలాన రాజారావు(38) అనే వ్యక్తి సోమవారం మృతి చెందాడు. దీనికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి. పూసపాటిరేగ మండలం, కుమిలి పంచాయతీ మధుర రెల్లివలస గ్రామానికి చెందిన కిలాన రాజారావు (38) ఎస్.కోట మండలం, ముషిడిపల్లి గ్రామంలో గల స్వప్న లోక్ లేఔట్ లో మూడు నెలలుగా పనిచేస్తున్నాడు. సోమవారం మధ్యాహ్నం తాటికాయలు కోసేందుకు చెట్టెక్కి కళ్లు తిరిగి కిందకు పడిపోయాడని స్థానికులు చెబుతున్నారు. హుటాహుటిన రాజారావుని ఎస్.కోట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని రాగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. మృతునికి భార్య, కుమార్తె ఉన్నారు. ఎస్.కోట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాష్ట్రాభివృద్ధి ఒక్క చంద్రబాబు తోనే సాధ్యం

- కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలితకుమారి

విశాలాంధ్ర-శృంగవరపుకోట : రాష్ట్రా భివృద్ధి ఒక్క చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలితకుమారి అన్నారు. ఎస్.కోట మండలం, ఉసిరి, తలారి, చుక్కవానిపాలెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో ఉమ్మడి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలిత కుమారి ఆదివారం రాత్రి హాజరయ్యారు. ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలిత కుమారి, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి గొంప కృష్ణ, రాష్ట్ర కార్యదర్శి ఇందుకూరి సుధారాణిలకు గ్రామస్థులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో లలితకుమారి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టి అభివృద్ధిని మర్చిపోయిందని తెలిపారు. అందుకే అభివృద్ధి జరగాలంటే తప్పకుండా తెలుగుదేశం పార్టీకి ఓటేయాలని కోరారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పరిశ్రమలు తీసుకురాకుండా ఉన్న పరిశ్రమలను తరిమేసి సంక్షేమ పథకాలు అంటూ వాటి కోసం అప్పులు చేశారన్నారు. తెలుగుదేశం హయాంలో పరిశ్రమలు అనేకం వచ్చాయని అందుకే మరిన్ని పరిశ్రమలు రావాలంటే తెలుగుదేశం ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కావాలని అందుకు ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి నన్ను, శ్రీభరత్ బాబు గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం నాయకులతో కలిసి ఆ ప్రాంతంలోని ఇంటింటికి వెళ్లి కూటమి అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు కరపత్రాల ద్వారా వివరించారు. ప్రతి ఒక్కరూ "బాబు సూపర్ 6" లోని పథకాలు అందరికీ అర్థమయ్యే రీతిలో వివరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు జీఎస్ నాయుడు, ఐదు మండలాల తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

కోలగట్ల పై చేస్తున్న ఆరోపణలు అర్థరహితం

సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ కోపరేటివ్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ సభ్యులు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరంలోని డబల్ కాలనీకి అనుకొని ఉన్న 18 ఎకరాల భూమి సొసైటీ సభ్యులదేనని ఈ విషయంలో అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ కాళ్ళ గౌరీ శంకర్ కోలగట్ల వీరభద్రస్వామి పై చేస్తున్న ఆరోపణలు అర్థరహితమని సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ కోపరేటివ్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ సభ్యులు వెల్లడించారు. ఈ మేరకు సోమవారం సదరు స్థలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సొసైటీ ప్రతినిధులు గ్రంధి రాజశేఖర్, గంద్రేటి సన్యాసిరావు మాట్లాడుతూ సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ గా ఏర్పాటై 18 ఎకరాల స్థలాన్ని తామంతా కలిగి ఉన్నామని అన్నారు.సీనెం. 209 -ఐ/2 సంబంధించిన 18 ఎకరముల వివరములు అన్నియు సంపూర్ణంగా మా యొక్క సొసైటీకి సంబంధించిన అంశములేనని చెప్పారు. ఈ విషయమై ఈమధ్య కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ కాళ్ళ గౌరీ శంకర్ పత్రిక సమావేశాలు పెట్టి స్థానిక శాసనసభ్యులు వారిపై రుద్దేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సదరు సొసైటీలో ఇబ్బందులను తెలియపరచడానికి స్థానిక శాసనసభ్యులు కోలగట్ల వీరభద్ర స్వామి వద్దకు అప్పుడప్పుడు మా సొసైటీ సభ్యులందరూ వెళ్లేవారమని తెలి పారు. అంతమాత్రాన సదరు భూమి విషయమై శాసనసభ్యునికి ఆపాదిస్తూ లేనిపోని ఆరోపణలు గౌరీ శంకర్ చేస్తున్నారన్నారు. ఈ భూ విషయమై ఎటువంటి ప్రస్తావనైనా తమతో మాత్రమే చేయాలి గానీ స్థలంతో సంబంధంలేని శాసనసభ్యులు లాంటి వ్యక్తులను ఎన్నికల సమయంలో ప్రస్తావించడం గౌరీశంకర్ కు సరికాదన్నారు. 15 ఏళ్ల పాటు కోర్టుల చుట్టూ తిరిగి చివరకు కేసును గెలుచుకుని ఆనందంగా ఉన్న సమయంలో గౌరీ శంకర్ చేస్తున్న ఆరోపణలు మా సొసైటీ సభ్యులందరికీ తీవ్ర మనస్థాపానికి గురి చేస్తుందన్నారు. క్రయం పొందియున్న 18 ఎకరాల భూమిలో ప్రభుత్వ భూమి ఏమియూ లేదనియు, ఎటువంటి ఆక్రమణలు జరిగి ఉండలేదనియూ తెలిపారు. ఈ విషయమై గౌరీ శంకర్ చేస్తున్న ఆరోపణలను తాము ఖండిస్తున్నామని ఇటువంటి ప్రస్తావనలు కొనసాగించవద్దని ఈ పత్రిక సమావేశం ద్వారా తెలియ చేయుచున్నామన్నారు. తప్పుడు ఆరోపణలు చేస్తున్న గౌరీ శంకర్ లాంటి వ్యక్తులను కేంద్ర మాజీ మంత్రివర్యులు అశోక్ గజపతిరాజు ప్రోత్సహించవద్దని కోరుతున్నామన్నారు. ఈ సమావేశంలో సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు రమేష్ రెడ్డి, కే. హరి ప్రసాద్ రావు, సభ్యులు జి. గోవిందరావు ఆర్.కె.భాషా, కే.సుధాకర్ రావు, కుమార్, ఆర్. శ్రీనివాసరావు, ఏ. సరోజ తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన సోంపురం యువత

పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన కోళ్ళ రాంప్రసాద్

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని సోంపురం గ్రామానికి చెందిన 10మంది యువ కులు టిడిపిలో చేరారు. లక్కవరపు కోటలోని శృంగవరపుకోట ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలిత కుమారి స్వగృహంలో సోమవారం వీరు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.వీరికి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ రాంప్రసాద్,చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి దృష్ట్యా టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అలాగే 20 లక్షల ఉద్యోగాలను ప్రవేశపెట్టి యువతను ఉపాధి అవకాశాలు దిశగా నడిపించడం అభినందించ దగ్గ విషయమని, వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టడంతో పాటు యువతను రోడ్డున పడేసిందన్నారు.అలాగే తెలుగుదేశం ప్రభుత్వం గెలిపినకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వారు భరోసా ఇచ్చారు.పార్టీలో చేరిన వారిలో లగిశెట్టి సన్యాసిరావు.పదరపాక కుమార్.గుమ్మడి బాలాజీ. సేనాపతి రమణ.కోట్ని కుమార్. గొర్లె రాజేష్.కోట్నీ అనిల్. గళ్ళ బాలరాజు.తదితరులు చేరగా వీరితో పాటు మండల ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మి, గొర్రెపోటు రాము, మళ్ళా రమణ,తొండవరపు రమణ, గోగాడ జగన్నాథం నాయుడు సలాది సూరిబాబు, గొర్రెపోటు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కొత్తవలస మండలంలో వైసీపీకి భారీ షాక్

టిడిపిలో చేరిన ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్ తో సహా 30 కుటుంబాలు

విశాలాంధ్ర-వేపాడ/లక్కవరపుకోట: లక్కవరపుకోట మండల కేంద్రంలో గల శృంగవరపుకోట నియోజకవర్గ ఉమ్మడి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలిత కుమారి నివాసం వద్ద కొత్తవలస మండలం తుమ్మికాపల్లి గ్రామా నికి చెందిన ఉప సర్పంచ్ అద్దూరి సతీష్ తో సహా వైసీపీకి చెందిన 30కుటుంబాలు తుమ్మికాపల్లి గ్రామ మాజీ సర్పంచ్ పిల్లా అప్పలరాజు ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. శృంగవరపుకోట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ళ లలిత కుమారి సమక్షంలో పార్టీలో చేరగా వారందిరికి కోళ్ల తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి సాధారంగా టీడీపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్ని దృష్టిలో ఉంచుకొని ముగ్గురు నాయకులు కలిశారని మన మందరం కూడా కలిసికట్టుగా పనిచేసి వైసీపీ ప్రభుత్వాన్ని దించాలని రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టీడీపీ జనసేన బీజేపీ పార్టీల కూటమి అధికారంలోకి రావాలని తెలిపారు. రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి ఇద్దరి అభ్యర్థులని అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. అలాగే తుమ్మికాపల్లి గ్రామ ప్రజలకి కావలసిన సహాయ సహకారాలు కోళ్ళ రాంప్రసాద్ నేను అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తవలస మండల టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తుమ్మికాపల్లి గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తాటాకు చప్పట్లకు బెదిరేదేలే....

తెలుగుదేశం నాయకుడు కిమిడి రామ్ మల్లిక్ నాయుడు

విశాలాంధ్ర-చీపురుపల్లి: ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలుగుదేశం పార్టీ చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి కిమిడి కళా వెంకట్రావు తరపున తెలుగుదేశం పార్టీ నాయకుడు కిమిడి రామలింగ నాయుడు సోమవారం ఆకులపేట వంగపల్లిపేటలలో గల ఉపాధి హామీ పనులను ఆయన నాయకులతో కలిసి సందర్శించారు ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నా రు. చీపురుపల్లి నియోజకవర్గం చీపురుపల్లి మండలం %+.=% అగ్రహారం గ్రామంలో ఉపాధి హామి పని చేస్తున్న కూలీలను టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీ కిమిడి రామ మల్లిక్ నాయుడు కలిశారు. ఉపాధి హామీ కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధి కూలీలకు ఎలాంటి ఇబ్బందీ రాకుండా చూస్తామని ఈ సారి సైకిల్ గుర్తుకు ఓటు వేసి మన చీపురుపల్లి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ కిమిడి కళావెంకటరావు గారిని గెలిపించాలని కోరారు. ఉపాధి హామి కూలీలకు అండగా నిలబడతానని హామీ ఇచ్చారు.. ఎదురొచ్చిన వారి ఎంతటి వారైనా అడ్డు తొలగించుకుంటూ ముందుకు సాగుతామని వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ఆయన భరోసా ఇచ్చారు కార్యకర్తలకు కష్టాల్లో అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ప్రజా సంక్షేమ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామని ఆయన అన్నారు. రాష్ట్రంలోనూ కేంద్రంలోనూ త్వరలో రానున్నవి ఎన్డీఏ ప్రభుత్వాలేనని అభివృద్ధి సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వాలు ముందుకు సాగుతాయి అన్నారు. రైతులకు అండగా నిలుస్తామన్నారు. వలసలు నివారించి ప్రతి ఒక్కరికి పని కల్పించే విధంగా ప్రణాళిక రూపొందిస్తామన్నారు. నిరుద్యోగులకు అర్హతను బట్టి ఉద్యోగాలు కల్పనకు కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం అనంతరం పారదర్శక పాలన అందిస్తామన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తూ. అభివృద్ధి బాట పట్టిస్తామన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ చీపురువల్లి మండల పార్టీ అధ్యక్షుడు రౌతు కాము నాయుడు. షణ్ముఖరావు రౌతు నారాయణరావు ఆరతి సాహూ సబ్బి సోనియా గవిడి నాగరాజు రౌతు రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ని దుష్టశక్తులు ఏకమైనా సీఎం జగన్మోహన్ రెడ్డిని ఏమీ చేయలేరు

- ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై జరిగిన దాడి ముమ్మాటికీ నీచమైన కుట్రే - ఎమ్మెల్యే కడుబండి

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎన్ని దుష్టశక్తులు ఏకమైనా సీఎం జగన్మోహన్ రెడ్డిని ఏమీ చేయలేరని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మా నాయకుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై జరిగిన దాడి ప్రతిపక్ష పార్టీల నీచమైన కుట్రకు తార్కాణమని, ఇలా దేశంలో ఏ ప్రతిపక్షం కూడా చేసి ఉండదని విమర్శించారు. ఎస్.కోటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రోజు రోజుకి వస్తున్న ప్రజాధరణను చూసి తట్టుకోలేక ఇలాంటి నీచమైన దాడికి తెగబడ్డారన్నారు. అలాగే వస్తున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీ మరోసారి విజయం సాధించబోతుందని తెలిసే టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ఏకంగా జగన్మోహన్ రెడ్డిపై ప్రాణహాని తలపెట్టే నీచమైన కుట్రలకు తెగబడ్డారని, ఈ దాడిని ప్రజలెవరు హర్షించరని గుర్తు చేశారు. ప్రజలే ఇలాంటి కుట్రలు చేసే కూటమి అభ్యర్థులకు రానున్న ఎన్నికల్లో బుద్ధి చెబుతారని, ఆ పార్టీలు నాశనమైపోతాయని హెచ్చరించారు. కొప్పుల వెలమ రాష్ట్ర చైర్మన్ నెక్కల నాయుడు బాబు మాట్లాడుతూ విజయవాడలో ముఖ్యమంత్రి జగనన్నపై జరిగిన దాడికి టీడీపీ, జనసేన బాధ్యత వహించాలన్నారు. ఎందుకంటే బహిరంగ సభల్లో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై రాళ్లతో గానీ, ఏది దొరికితే దాంతో దాడులు చేయాలని కార్యకర్తలకు పిలుపు నివ్వటంతోనే ఇలాంటి రాయి దాడి జరగడానికి కారణం కాదా అని ప్రశ్నించారు. అలాగే జనసేన పవన్ కల్యాణ్ కూడా బహిరంగ సభలో సీఎం జగన్ ను పాతేస్తాం.. కడతేరుస్తాం అనే మాటలు వాడటం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. సభల్లో ఇలాంటి మాటలతో అభం శుభం తెలియని కార్యకర్తలు కక్షకు దిగుతారని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రికి తగిలిన రాయి కొంచెం కిందకు తగిలితే కన్ను పోయేది..పక్కకు తగిలితే ప్రాణహాని ఉండేదన్నారు. దేముడు దయతో జగనన్న సురక్షితంగా బయటపడ్డారని తెలిపారు. ఏ రాజకీయ పార్టీ అయినా హుందాగా వ్యవహరించాలని, ఆరోపణలు, విమర్శలు కూడా తగిన విధంగా ఉండాలని హితవుపలికారు. ఇక అవినీతి రహిత పాలన అందజేస్తున్న జగనన్నపైన, అద్భుతమైన పథకాలు అమలు చేస్తున్న వైఎస్సార్సీపీని ఈ ఎన్నికల్లో ప్రజలు గెలిపించడం తథ్యమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే శోభ హైమావతి, జీసీసీ రాష్ట్ర చైర్మన్ శోభ స్వాతిరాణి, జెడ్పిటీసీ వెంకటలక్ష్మి, రాష్ట్ర ఫోక్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, మండల పార్టీ అధ్యక్షుడు మోపాద కుమార్, పుణ్యగిరి ట్రస్టు బోర్డు చైర్మన్ పొలమరశెట్టి రామకృష్ణ, నాయకులు రెహ్మాన్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

19న ఎమ్మెల్యే కడుబండి నామినేషన్

ఈనెల 19వ తేదీ శుక్రవారం ఉదయం 10.30 గంటలకు నామినేషన్ పత్రాలను దాఖలు చేయనున్నట్లు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని పిలుపునిచ్చారు.

చంద్రబాబుతో రాష్ట్ర అభివృద్ధి సాధ్యం?

కిమిడికి అడుగడుగునా ఘన స్వాగతం పలికిన అభిమానులు

విశాలాంధ్ర-మెరకముడిదాం: మెరకముడిదాం మండలం పులిగుమ్మి, శ్యామాయ వలస, ఊటపల్లి పంచాయతీల్లో సోమవారం రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి, చీపురుపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కిమిడి కళా వెంకటరావు ఇంటింటా ఎన్నికలు ప్రచారం నిర్వహించారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ప్రజలుకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా చీపురుపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కిమిడి కళా వెంకటరావు మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేస్తే అభివృద్ధి శూన్యమేనని అన్నారు.రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం అన్నారు. ఈ ఐదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని జగన్మోహన్ రెడ్డి సర్వనాశనం చేసాడని విమర్శించారు. ఐదేళ్లలో విద్యుత్ చార్జీలు, నిత్యవసర సరుకులు ధరలు అనేక సార్లు పెంచి సామాన్య మానవుడు నడ్డి విరిచారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో సైకో పాలన పోవాలంటే సైకిల్ రావాలని అన్నారు. రాష్ట్రంలో ప్రజలు మార్పుకోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాడ్డి సన్యాసినాయుడు, పులిగుమ్మి సర్పంచ్ అధికార ప్రతినిధి తలచుట్ల ఈశ్వరరావు, మండల దేశం పార్టీ నాయకులు కెంగువ ధనుంజయ, పిన్నింటి సన్యాసినాయుడు, మండల రమణ మోహనరావు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ విజినిగిరి శ్రీనివాసరావు మండల జనసేన పార్టీ అధ్యక్షులు రౌతు కృష్ణవేణి మండల బిజెపి అధ్యక్షులు సరిది రామ నాయుడు,మాజీ సర్పంచ్ లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

స్త్రీ జనోద్ధారకుడు అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం రూరల్: భారతదేశంలో మహిళలకు సమాన హక్కులు, రిజర్వేషన్లు కల్పించిన స్త్రీ జనోద్ధారకుడు డా"బి.ఆర్ అంబేద్కర్ అని మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవబందు లోగిశ రామ కృష్ణ అన్నారు. సోమవారం కాంటోన్మెంట్, రెల్లివీధి లో పట్టణ రెల్లి మహిళా సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ 133వ జయంతి సభలో అయన పాల్గొని ప్రసంగిస్తూ ఎటువంటి అవకాశాలు లేక వంటింటి కుందేళ్ళ గా జీవించే మహిళలుకు రాజ్యాంగం ద్వారా విద్యలోను, ఉద్యోగాల్లోను, రాజకీయాల్లోను రిజర్వేషన్లు ఇచ్చి వారికి ఉన్నత అవకాశాలు కల్పించిన ఘనత అంబేద్కర్ కే దక్కిందన్నారు. ఉద్యోగాలు చేసే మహిళలుకు ప్రసుతి సెలవులు కూడా అయన వలనే వచ్చాయన్నారు. అంతేకాక 1951లో మహిళలుకు 50శాతం రిజర్వేషన్లు ఇవ్వనందుకు నిరసనగా ప్రప్రధమ కేంద్ర న్యాయశాఖ మంత్రి పదవికే రాజీనామా చేసిన త్యాగాశీలి అని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన జిల్లా రెల్లి మహిళా సంఘం అధ్యక్షురాలు నీలాపు దేవి మాట్లాడుతూ జిల్లాలో రెల్లి మహిళలు అందరు తమ పిల్లలను బడికి పంపించి బాగా చదివించాలని అంబేద్కర్ ఇచ్చిన అవకాశాలను అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థిని, విద్యార్థులుకు పోటీలు ఏర్పాటు చేసి గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి జ్యోతి ప్రజ్వలనం చేసి అంబేద్కర్ ఆశయసాధనలకు కృషి చేస్తామని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు చోళ్ల రాజకుమారి, రెల్లి మహిళా సంఘం నాయకురాల్లు బంగారి శ్యామల, సోమాదులు ఊహ, చెన్న యమున, నీలాపు రేఖ, సోమాదుల మహేశ్వరి, చెన్న దండు, సోమాదుల అనురాధ తదితరులు పాల్గొన్నారు.

చీపురుపల్లిలో వైసీపీ ఎంపీ అభ్యర్థి బెల్లాన ప్రచారం

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి పట్టణంలో కళింగ కోమటి సంఘం ప్రతినిధులతో కలిసి విజయనగరం పార్లమెంటు వైఎస్ఆర్సిపి అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వై.యస్.అర్ కాంగ్రెస్ పార్టీ తరుపున చీపురుపల్లి శాసన సభ ఎమ్మెల్యే అభ్యర్థిగా బొత్స సత్యనారాయణ, విజయనగరం (లోకసభ పార్లమెంట్ అభ్యర్థి)గా బెల్లాన చంద్రశేఖర్ (పెదబాబు) పోటీ చేయుచున్నారు అన్నారు అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ (పెదబాబు) తో పాటు కళింగ కోమటి సంఘ ప్రతినిధులు కింతలి ఆనందరావు, సూరు కామేష్,లి డా.తంగుటి రామకృష్ణ,తంగుటి డా.నీలకంఠం,కందుల కృష్ణలి ఎస్విజి శ్రీనివాస్ రావు,సోమిసెట్టి శ్రీనివాసరావు,కింతలి మధు,సుంకరి తిరుమల, అందవరపు గోవిందరావు,పట్నాన వెంకటరమణ,సురు కుమార్ పెద్దలు పార్టీ నాయకులు, తధితరులు పాల్గొన్నారు.

విజయం జగనన్నదే : వాలంటీర్లు

విశాలాంధ్ర-భోగాపురం: మండలంలో భోగాపురం, ముక్కాం, బైరెడ్డి పాలెం, పోలిపల్లి సచివాలయాలు పరిధిలో వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామాలు చేసారు. ఎన్నికల విధుల్లో వాలంటీర్లు తలదూర్చవద్దని ఈసి హెచ్చరించిన నేపథ్యంలో వాలంటీర్లు రాజీనామాలు చేసి వైసిపి అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడుకు మద్దతు ప్రకటించారు. భోగాపురం 27, ముక్కాం 15, బైరెడ్డిపాలెం 8, పోలిపల్లి 16 మంది వాలంటీర్లు రాజీనామాలు చేసి రాజీనామా పత్రాలను పంచాయతీ సెక్రటరీలకు సమర్పించారు. గత ఐదు సంవత్సరాలు ప్రభుత్వ పథకా లను పార్టీలకతీతంగా అర్హులైన వారందరికీ అందించామని అన్నారు. ప్రజలకు సేవ చేస్తుంటే తమపై ప్రతిపక్ష పార్టీలు నిందలు వేయడం తగదని వాపోయారు. పెన్షన్లు ఇవ్వకుండా తమ అడ్డుకోవడం కలచివేసిందన్నారు. వైసిపి ప్రభుత్వంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు కన్నా మా వాలెంటీర్లకే అన్ని బాధ్యతలు అప్పగించి జగనన్న మాకు సమాజంలో మంచి గౌరవం కల్పించారని అన్నారు. జగనన్న విజయానికి శాయశక్తులా పనిచేస్తామని జగనన్న విజయాన్ని ఎవరు అడ్డుకోలేరన్నారు.

టిడిపి అధికారంలోకి వస్తే మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం : కరణం

విశాలాంధ్ర-రామభద్రపురం: రానున్న సార్వత్రికి ఎన్నికలలో తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తే సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా చంద్రబాబు నాయుడు పంపిణీ చేస్తారని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కరణం విజయ భాస్కర్ అన్నారు. సోమ వారం నరసాపురం గ్రామంలో జయహెూ బిసి కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ ఫిక్స్ పథకాలు కచ్చితంగా ప్రజలకు అందజేయడం జరుగుతుందన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఐదు సంవత్సరాల కాలంలో ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేసిందని అన్నారు. ఈ విధ్వంస కర పాలన ను ప్రజలు తరిమి కొట్టే సమయం ఇదేనని అన్నారు. కార్యక్రమంలో జిల్లా టిడిపి పార్టీ ఉపాధ్యక్షులు మడక తిరుపతిరావు, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు కర్రోతు తిరుపతిరావు, రామభద్రపురం రవ్వ ఈశ్వరరావు, రాంపల్లి ఎంపీటీసీ, బవిరెడ్డి శంకర్రా వు తారాపురం సర్పంచ్ ప్రతినిధి బి సీతారాం, ఎంపీటీసీ ప్రతినిధి. బి చిన్నారావు , నరసాపురం సర్పంచ్ వెంకట్ నాయుడు, కొత్త రేగ సర్పంచ్, మురళి, రామభద్రపురం ఎంపీటీసీలు చంద్ర, తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.